క్లుప్తంగా

మోదుగులను కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు



వేణుగోపాలరెడ్డిని కలిసిన పర్చూరు వైఎస్సార్ సీపీ నాయకులు

పర్చూరు (చినగంజాం): బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ పరిశీలకుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డిని పర్చూరుకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం కలిశారు. గుంటూరులోని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనని కలిసిన వారిలో పర్చూరు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కట్టా రత్నరాజు, దళిత నాయకుడు కురాకుల ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు నుంచి ఇంకొల్లుకు మరో బస్సు

ఇంకొల్లు (చినగంజాం): గుంటూరు 1 డిపో నుంచి ఇంకొల్లుకు మరో బస్సు సర్వీసును ప్రారంభించినట్లు ఇంకొల్లు మండల ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు అన్నంబొట్ల మోహన కృష్ణ తెలిపారు. ఈ మేరకు గుంటూరు రీజనల్ మేనేజర్ రవికాంత్ సమాచారం ఇచ్చారని ఆయన తెలిపారు. ఇంకొల్లు నుంచి ఉదయం 8.15 గంటలకు బస్సు బయలుదేరి గుంటూరుకు 9.30 గంటలకు చేరుకుంటుందని, అదే విధంగా సాయంత్రం ఇంకొల్లులో 5.00 గంటలకు మరో ట్రిప్పు ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఉదయం 6.30 గంటలకు ఒక బస్సు ఉందని, అదనపు బస్సు వేయడం వలన ఇంకొల్లు మండల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గుంటూరు-1 ఆర్టీసీ డిపో డీఎం రామకృష్ణ, మేనేజర్ నరసింహా రావులకు మోహనకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

వేప కషాయం పిచికారీ చేసుకోవాలి



మేదరమెట్ల: కంది పైరు పూత, పిందె దశలో ఉన్నందువలన రైతులు కందిపై వేపకషాయాన్ని పిచికారీ చేసుకోవాలని ఏవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా అనమనమూరు, తమ్మవరం గ్రామాల్లో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఒకలీటరు నీటికి ఐదు మిల్లీ లీటర్ల వేప కషాయాన్ని కలిపి ఎకరా కంది పంటపై ఆకులు పూర్తిగా తడిచేలాగా పిచికారీ చేసుకోవాలన్నారు. అలా చేసుకోవడం వలన గుడ్డుదశలో ఉన్న పురుగు చనిపోతుందన్నారు. కార్యక్రమంలో వీఏఏ ఆఫ్రీన్, రైతులు పాల్గొన్నారు.

పర్చూరులో ఘనంగా శౌర్య దినోత్సవం

పర్చూరు (చినగంజాం): 300 మంది మహర్ రెజిమెంట్ సైన్యం, 7 వేల మంది పీష్వా సైనికులను ఓడించడానికి చిహ్నంగా జరుపుకునే శౌర్య దినోత్సవాన్ని పర్చూరులోని అంబేడ్కర్ అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ ఇండియన్ మిషన్ (ఎయిమ్) వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ సునీల్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వేడుకలను నిర్వహించి అంబేడ్కర్‌కు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ టీ షర్టులను అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎయిమ్ అధ్యక్షుడు చింతా సురేష్, జోనల్ ఇన్‌చార్జి మధిర శేషయ్య, ఎద్యు శామ్యూల్‌రాజ్, కన్వీనర్ గేరా మార్క్, సభ్యులు కురాకు రాజేష్, ఎం షాలెం, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌పై శబరిమలకు..



చీరాల అర్బన్: పట్టణంలోని పేరాలకు చెందిన జె.శివకుమార్ శబరిమలకు బుధవారం సైకిల్‌పై బయలుదేరారు. పేరాలలోని ఎస్‌బీఐ పక్కన టిఫిన్ సెంటర్ నిర్వహించే శివకుమార్ ప్రతి సంవత్సరం అయ్యప్ప మాలధారణ చేస్తుంటాడు. గత ఏడు సంవత్సరాలుగా మాలధారణ చేసి ఇరుముడి కట్టుకుని అయ్యప్పస్వామి దర్శనం కోసం సైకిల్‌పై వెళ్తుంటాడు. 16 రోజులు పాటు సైకిల్‌పై పుణ్యక్షేత్రాలను దర్శించుకుని మకరజ్యోతి దర్శనానికి శబరిమలై చేరుకుంటానని తెలిపారు. ఈ ఏడాది కూడా ఎనిమిదోసారి సైకిల్‌పై శబరిమలైకు బయలుదేరారు. సైకిల్‌పై అలుపు సొలుపు లేకుండా శబరిమలై అయ్యప్పస్వామి దర్శనం కోసం బయలు దేరడాన్ని స్థానికులు అభినందిస్తున్నారు.

కొత్త ఆశల ఏడాదికి స్వాగతం

- ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర 2025 వేడుకలు
- కేక్ కటింగులు, గ్రీటింగ్‌లతో సంబరాలు
- సందడి చేసిన చిన్నారులు, యువత
- కిక్కిరిసిన ఆలయాలు, చర్చిలు



వేటపాలెంలో ఇంటిముందు రంగవల్లులు వేస్తున్న మహిళలు



చీరాల లూథరన్ చర్చిలో ప్రార్థన చేస్తున్న పాస్టర్లు

వేటపాలెం: కొత్త ఆశలు, ఆశయాలతో అడుగుపెట్టిన నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు 2025 సంబరాన్నంటాయి. వేటపాలెం మండల పరిధిలో ప్రజలు 2025 సంవత్సరం నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాల నడుమ ఉత్సాహంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువకులు బాణాసంచాలు కాల్చి ఆనందోత్సాలతో 2025 సంవత్సరానికి స్వాగతం పలికారు. యువకులు వీధుల్లో చిందులు వేసి, స్వీట్లు పంచుకున్నారు. యువకులు ఒకరినొకరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వ్యాపారులు తమ వ్యాపార సంస్థలకు రంగురంగు విద్యుత్ దీపాలతో అలకంరించుకొన్నారు. ప్రతి ఇంటి ముందు మహిళలు 2025 సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ రంగురంగుల ముగ్గులు వేశారు. స్థానిక విద్యావనరుల కేంద్రం వద్ద మండలం ఏపీయూఎస్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బొజ్జా వేణుబాబు, ఎస్‌డీ నసీహ, పాలపర్తి రమాదేవి, షేక్ ఆరిపున్నీసా, జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ గుత్తి వెంకటేశ్వర్లు, ఆలయ అధ్యక్షుడు ప్రతి ముత్తుకుమార్, కోడూరి శివప్రసాద్, మురళీ, గాయిత్రీ, ఆకుల ప్రసాదు పాల్గొన్నారు. నూతర సంవత్సరం మొదటి రోజు దేవాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయాల ముందు భక్తులు బారులు తీరారు. చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పర్చూరులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..

పర్చూరు (చినగంజాం): పర్చూరు మండలంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకల సందడి నెలకొంది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దుకాణాలన్ని కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా కేక్, స్వీట్ దుకాణాలు కొనుగోలుదారులతో నిండిపోయాయి. పర్చూరు బొమ్మల సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకలను స్థానిక ప్రజలు ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

అద్దంకిలో..

అద్దంకి: నియోజకవర్గంతోపాటు అద్దంకి పట్టణంలోని వివిధ చర్చిల్లో, గృహాల్లో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దానిలో భాగంగా అర్ధరాత్రి సమయంలో కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దానిలో భాగంగా పట్టణంలోని తిమ్మాయపాలెం, కట్టకిందపాలెం, పసుమర్తిపాలెం, రామాయపాలెం, చర్చిలతోపాటు పట్టణంలోని భిక్షాలు కాలనీలోని చర్చీలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

చీరాల రూరల్: 2025 నూతన సంవత్సర వేడుకలు చీరాలలో మిన్నంటాయి. కొత్త సంవత్సరాన్ని ఆకాంక్షిస్తు మంగళవారం రాత్రి పట్టణంలోని అన్ని చర్చీలు వాచ్‌నైట్ సర్వీసు నిర్వహించాయి. చర్చికాంపౌండ్‌లోని సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా చర్చి పాస్టర్లు రెవరెండ్ పిల్లి దేవదాసు, అడిషనల్ పాస్టర్ పోకూరి నానిబాబులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య ప్రసంగీకులుగా విజయవాడకు చెందిన మరనాత విశ్వాస సమాజం నిర్వహకులు దైవదాసులు గుళ్లపల్లి మోజెస్ చౌదరి పాల్గొని దేవుని వాక్య సందేశాలు అందించారు. కార్యక్రమంలో చర్చి చైర్మన్ దేటా అశోక్‌కుమార్, ట్రెజరర్ పేర్లి ఆనంద్‌బాబు, పీసీసీ, ఎల్‌సీసీ, యూత్, సంఘస్తులు పాల్గొన్నారు. అలానే పట్టణంలోని పేరాల సెయింట్ మార్క్స్ బ్రాంచ్ చర్చి, జాన్‌పేటలోని సెయింట్ జాన్స్ ప్యారిష్ చర్చి, ఉజిలిపేటలోని సెయింట్ పీటర్స్ చర్చి, శాంతినగర్‌లోని లూథరన్ చర్చి, మరియమ్మపేటలోని రోమన్ కథోలిక్ చర్చి, బెరాకా, మన్నా, క్రిస్టియన్ అసెంబ్లీ చర్చి, బ్రదరన్ చర్చి, హోసన్నా, బైబిల్ మిషన్ చర్చీ, బేర్‌పేటలోని సెయింట్స్ లూక్స్ చర్చి, కొత్తపేటలోని సెయింట్ మాథ్యూస్ చర్చిలో కూడా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా చీరాల డీఎస్పీ మొయిన్ ఆధ్వర్యంలో ఒన్‌టౌన్ శ్రీనివాసరావు, టూటౌన్ సీఐ నాగ భూషణం, రూరల్ సీఐలు, ఎస్సైలు ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించారు.

బల్లికురవ మండలంలో..

బల్లికురవ : మంగళవారం అర్ధరాత్రి నుంచి మండలంలో వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2024కు గుడ్‌బై కొట్టి టపాసులు కాల్చి కేకులు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గ్రామాల్లోని మహిళలు ఇంటి ముందు రకరకాల రంగులతో ముగ్గులు వేశారు.



డీజేల ఏర్పాటు అడ్డుకుంటున్న డీఎస్పీ మొయిన్, సీఐ, సిబ్బంది





వేటపాలెంలో ఇళ్లముందు వేసిన రంగవల్లులు



అద్దంకి: కేక్ కట్ చేస్తున్న పాస్టర్, మహిళలు



పర్చూరు బొమ్మల సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న ప్రజలు



బల్లికురవ చర్చిలో ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు



చీరాలలో వాచ్‌నైట్ ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన విశ్వాసులు

వైఎస్సార్ సీపీకి ప్రజల్లో ఆదరణ తగ్గలేదు

- నూతన సంవత్సర వేడుకల్లో చిన హనిమిరెడ్డి
- క్యాలెండర్ల ఆవిష్కరణ



మాట్లాడుతున్న చిన హనిమిరెడ్డి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న హనిమిరెడ్డి



కేక్ కట్ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి

అద్దంకి రూరల్: అధికారంలో ఉన్నా.. లేకపోయినా వైఎస్సార్ సీపీకి ప్రజల్లో ఆదరణ తగ్గలేదని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో హనిమిరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన మంచి పనుల వల్ల నాయకులు తల ఎత్తుకుని తిరుగుతున్నారన్నారని, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు వెళితే మీ సూపర్ సిక్స్ ఎక్కడా ?, తల్లికివందనం ఎక్కడా ? అనిడిగితే చెప్పలేక తల దించుకుంటున్నారన్నారు. టీడీపీ నాయకులు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితులు లేవన్నారు. టీడీపీ పెట్టించే కేసులపై ఎవరు భయపడొద్దన్నారు. జగనన్నపై ఎన్నో కేసులుపెడుతున్నా భయపడకుండా కార్యకర్తలకు అన్యాయం జరగకుండా ఉండేందుకు పాటు పడుతున్నారన్నారు. అద్దంకి ప్రజలు తనను తమ బిడ్డగా భావించారన్నారు. తాను అద్దంకిని వదిలి వెళ్లనన్నారు. కొత్తవాడినైన నాకు 90 వేల పైచిలుకు ఓట్లు లభించాయని, ప్రజల గుండెల్లో తనకుస్థానం కల్పించారని పేర్కొన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎక్కడ పోటీ చేస్తే అక్కడ పోటీచేస్తానన్నారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఎవరికి అన్యాయం జరగదన్నారు. పార్టీ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవ్కిరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, పార్టీ సంయుక్త కార్యదర్శి బీవీ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్లు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ



ఏపీటీఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆసోది బ్రహ్మానందరెడ్డి



వేటపాలెంలో ఏపీయూఎస్ కార్యవర్గం సభ్యుల నూతన సంత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



వేటపాలెంలో కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో క్యాలెండర్ ఆవిష్కరణ

చినగంజాం: కొత్త సంవత్సరం పురస్కరించుకొని పలుచోట్ల నూతన క్యాలెండర్లు ఆవిష్కరించారు. మండలంలోని ఉపాధ్యాయ సంఘాల డైరీ, క్యాలెండర్‌లను జెడ్పీటీసీ ఆసోది భాగ్యలక్ష్మి బుధవారం ఆవిష్కరించారు. ఏపీయూటీఎఫ్, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన జిల్లా, మండల కమిటీల నాయకులు జెడ్పీటీసీ గృహంలో ఆమె చేతుల మీదుగా డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు ఆమెతో పాటు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, కొత్తపాలెం సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జనరల్ సెక్రటరీ రంగని శ్రీనివాసరెడ్డి, మండల కమిటీ ప్రెసిడెంట్ జీ శేషయ్య, కే నాగరాజు, స్టేట్ కౌన్సిలర్ పీ బ్రహ్మయ్య, పీ రామాంజనేయులు, యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిద్ధం పాపారావు, షేక్ నాయబ్ రసూల్, మెట్టు శ్రీనివాసరావు ముతకని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కారంచేడు: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ నిరంతర పోరాటం చేస్తూనే ఉంటుందని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భవనం శ్రీనివాసరెడ్డి, బాపట్ల జిల్లా కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావులు అన్నారు. మండలంలోని స్వర్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో 2025 సంవత్సర యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ బాపట్ల జిల్లా సంయుక్త కార్యదర్శి రావి పద్మావతి, మండల శాఖ అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ భాగ్యలక్ష్మి



స్వర్ణలో యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్త సంవత్సరంలో సంతోషంగా గడపాలి



క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తులు

చీరాల రూరల్: పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తు మంచి విజయాలు, మంచి ఆరోగ్యాలు పొందుకొని న్యాయవాదులందరూ సంతోషంగా ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహానా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ నిషాద్‌నాజ్‌లు పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలను ఐఏఎల్ చీరాల యూనిట్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తుల చేతులు మీదుగా 2025 ఐఏఎల్ డైరీలు, క్యాలండర్లు, గోడ గడియారాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు, ఐఏఎల్ జాతీయ కార్యదర్శి బూదరాజు శశికిరణ్, ఐఏఎల్ పట్టణ, అధ్యక్ష కార్యదర్శులు కరవది భానుప్రకాష్, మేరుగ రవికుమార్, మహిళా ప్రతినిధి జికె. ఈశ్వరి రెడ్డి, టిజె. సాయిబాబు పాల్గొన్నారు.

ఐదో రోజూ దొరకని మృతదేహం

అద్దంకి: నాలుగు రోజుల క్రితం గుండ్లకమ్మ నది దూకి ఆత్మహత్య చేసుకున్న మహిళ మృతదేహం ఇంకా లభ్యమవలేదు. మండలంలోని తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన కొల్లూరి హనుమాయమ్మ బ్రిడ్జిపై నుంచి నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. అయితే అప్పటి నుంచి కుటుంబ సభ్యులు, ఇటు ఫైర్ బృందాలు, పోలీసులు వెతుకుతూనే ఉన్నా మృతదేహం లభించలేదు. దాంతో కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. తమ తల్లి మృతదేహం దొరకుండా మృతిచెందిందని ఎలా నిర్ధారణ చేయాలో తెలియడం లేదని ఆవేదన చెందుతున్నారు. అంత్యక్రియలు చేద్దామన్నా ఎలా చేయాలో దిక్కు తోచడం లేదని, ఆమెకు సంబంధించి ధ్రువపత్రాలు తీసుకోవాలన్నా వీలు కాని పిరిస్థితి నెలకొందని వాపోతున్నారు.

ఇసుక చెక్‌పోస్టు పరిశీలన

చీరాల: రూరల్ మండలం బోయినవారిపాలెంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్‌పోస్టును రూరల్ ఎస్సై చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

కోలాహలంగా ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

కారంచేడు: నూతన సంవత్సరంతో పాటు, రాబోవు సంక్రాంతి పర్వదిన్నాన్ని పురష్కరించుకొని సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ మాజీ విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తల యూనియన్, డీవైఎఫ్ఐ వంటి అనుబంధ సంస్థల సంయుక్త సహకారంతో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బుధవారం మండలంలోని స్వర్ణ శివాలయం బజారులో ఈపోటీలు నిర్వహించగా 'ఐక్యతకు ఆటలు, సమైక్యతకు బాటలు' అనే నినాదంతో ఈపోటీలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. పోటీలను సీఐటీయూ నాయకులు ఎం వసంతరావు, చేతి వృత్తుల సంఘం జిల్లా నాయకులు పీ కొండయ్య, కౌలు రైతుల సంఘం నాయకులు ఏడుకొండలు, ద్రాక్షారం శ్రీనివాసరావు, హనుమంత రావు, సుబ్బారావులు పర్యవేక్షించారు.

5వ తేదీన టాలెంట్ టెస్టు

జే.పంగులూరు: విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జే.పంగులూరు, అద్దంకి, ఇంకొల్లు మండలాల్లో ఈ నెల 5వ తేదీన టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ డైరెక్టర్ దూళిపాల వీరనారాయణ పేర్కొన్నారు. బుధవారం ఆయన పంగులూరులో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఫౌండేషన్ స్థాపించినప్పటి నుంచి గత రెండేళ్లుగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మూడు మండలాల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను ఎంపిక చేసి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలో ఉతీర్ణులైన 15 మందిని ఎంపిక చేసి వారికి రూ. 20 వేలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ డబ్బులను వారి చదువులకు ఉపయోగపడే విధంగా సంవత్సరానికి రూ. 10 వేల చొప్పున రెండేళ్ల పాటు అందిచనున్నట్లు తెలిపారు. మూడు మండలాలకు కలిపి 450 మంది విద్యార్థుల పైనే పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్ష విధానం ఆబ్జెక్ట్ టైపులో 60 మార్కులకు పేపర్ ఉంటుందని తెలిపారు. డిసెంబర్ నాటికి అయిపోయిన సిలబస్ ఆధారంగా పరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్షకు సంబంధించి గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లీషు, తెలుగు, కరెంట్ అఫైర్స్‌పై ఉంటుందని తెలిపారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన



కోలాట ప్రదర్శన చేస్తున్న కళాకారులు

బల్లికురవ: జానపద కళలకు రోజురోజుకు ఆదరణ పెరుగుగుతున్నందున మండలంలోని వల్లాపల్లి గ్రామంలోని మహిళలు సుమారు 40 మంది నెలరోజులుగా కోలాటం నేర్చుకున్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి సచివాలయం సమీపంలో భక్తి గీతాలతో చేపట్టిన ప్రదర్శన గ్రామంతో పాటు పరిసర గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. హిందూధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టు, టీటీడీ, ఉమ్మడి ప్రకారం జిల్లా కోర్డినేటర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు బృందం శిక్షణ ఇచ్చారు. శిక్షణతో మొదటి ప్రదర్శనతో ఆహా అనిపించింది. వీరందరికి సభ్యతంతో తిరుమల, ఉడిపి, హంపి, శ్రీశైలం, అన్నవరం, ద్వారకా తిరుమల తదితర పుణ్యక్షేత్రాల్లో కోలాట ప్రదర్శనలకు తీసుకెళ్తామని నాగేశ్వరరావు వివరించారు.

పుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీ

అద్దంకి: పట్టణంలోని శ్రీచైతన్య బధిరుల ఆశ్రమ విద్యార్థులు బుధవారం బాపట్ల పార్లమెంటు సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్ కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. స్కూల్‌కు విద్యార్థులకు తన వంతు సహాయ సహకాలు ఎప్పుడూ ఉంటాయని పాఠశాల ప్రిన్సిపాల్ పూనూరి ఆరోగ్యానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.